20-12-1991 శుక్రవారం 12 పేజీలు సంపుటి :62 సంచిక :50 విడిప్రతి రు. : 1.50 లు

Regd No. H.N.L. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట రామానాయుడు

దానధర్మాల్లో
కర్ణుణ్ణి మరిపించే
Rtn. వాకాటి తిరుపాలు యేకైక కుమారుడు
వెంకటేశ్వర్లు పరిణయం సుకన్యతో జరిగిన సందర్భమున
మా శుభాకాంక్షలు
ఇట్లు
D.C. Hari Babu, Secretary,Rotary Club

## వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ గోపాలరెడ్డి



విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్. ఐ. గోపాలరెడ్డి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైనారు. ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్‌లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన ఆచార్యుడిగా గోపాలరెడ్డి గారి ప్రతిభకు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి చేసిన పురస్కారం ఇది.

డాక్టర్ గోపాలరెడ్డి నెల్లూరీయుడు. ఆయన ప్రాథమిక విద్య నెల్లూరులోనే జరిగింది. 1957 లో అనంతపురం ఇంజనీరంగు కాలేజి నుంచి బిఇ ఆనర్స్ డిగ్రీ పొందారు. ఖరగ్‌పూర్ ఐఐటిలో

కొరవ 12 పేజీలో

## నక్సల్స్, పోలీస్ పోరులో ప్రజలు బలైపోతున్నారు!

నక్సలైట్లు, పోలీసుల పోరు మినహా రాష్ట్ర రాజధానిలో ఇప్పుడు మరొక అంశం చర్చకు రావడం లేదు ; ఆసక్తి కల్గించడం లేదు. క్రికెట్ స్కోర్ మాదిరి చావుల సంఖ్యను లెక్క బెట్టుకుంటున్నారు. మొత్తం తెలంగాణా యుద్ధరంగం వలె తయారై పోయి వుంది. రాజధానితో సహా, ఎక్కడకు పోయినా తెలియని ఉద్రిక్తత, భయోత్పాత వాతావరణం నెలకొనివున్నాయి. అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు ; ఎక్కడ ఎవరి మీద దాడి జరుగుతుందో తెలియదు. ఆంబోతుల పోరులో లేగ దూడలకు కాళ్ళు విరిగినట్లు వుంది ప్రజల పరిస్థితి. ప్రభుత్వం మాత్రం అమీతుమీ తేల్చుకోవాలనే పంతంలో వున్నట్లుంది. పరిస్థితి ప్రభుత్వనేతలనుంచి పోలీసుల చేతులలోకి జారిపోయింది. వారి కార్యకలాపాలలో వేలుపెట్టేందుకు, అభ్యంతరాలు చెప్పేందుకు మంత్రులు సైతం వెనకాడుతున్నారు. పైపెచ్చు మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు చెప్పకుండా ఎక్కడకూ వెళ్ళరాదని, ఏమీ చేయరాదని పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. ఈ పోరు ఎంతకాలం జరుగుతుందో, ఏఏ పరిణామాలు తటస్థిస్తాయో ఎవరూ ఊహించలేకపోతున్నారు.

జరుగుతున్న సంఘటనలను మౌనంగా చూడడం తప్ప ఏ రాజకీయ వేత్త ఈ దశలో చేయగలిగింది ఏమీ లేదు.

ఈ పరిణామాల వల్ల రాజకీయ కార్యకలపాలన్నీ వాయిదా పడిపోయాయి. ఒక విధమైన నిరామయ వాతావరణం ఏర్పడివుంది. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకపు ఫైలు సైతం మూలపడింది. ఈ నెల మొదటి వారమే ఉత్తర్వులు చేతికి వస్తాయనే ఆశతో, పదవీ స్వీకారానికి ముహూర్తాలు చూచుకుంటుండిన ఎమ్మెల్యేలు నీరస పడిపోయారు. ఇప్పుడు వారి గోడు విన్పించుకునే వారెవరూ లేరు. అసమ్మతి కార్యకలాపాల పరిస్థితి అంతే ! ప్రభుత్వం క్లిష్టమైన, సున్నితమైన కార్యంలో నిమగ్నమైవున్నప్పుడు రాజకీయ అస్థిరత్వం సృష్టించడం మంచిది కాదనే ధోరణితో అసమ్మతి

కొరవ 12 పేజీలో

## చేపలకు వింత వ్యాధి — రైతులకు మనోవ్యాధి!

జిల్లాలోని చెరువులు 'చేపల' పాండ్లలో చేపలకు సోకుతున్న అంతుపట్టని వింత వ్యాధులు ఇటు ప్రజలను, అటు చేపల రైతులను కలవరపరుస్తున్నాయి. మొన్నటి వరదల తర్వాత జిల్లా వ్యాప్తంగా సంభవిస్తున్న పరిణామం ఇది.

చెరువుల్లోని చేపలే ఈ వింత వ్యాధులకు ఎక్కువగా బలౌతున్నాయి. తలపైన పొలుసులేకుండా, ఆ భాగం వరకు కుళ్ళి పోయినట్లు వుండి, దుర్వాసన వెదజల్లేది ఒకటైతే ; చేప శరీరం మొత్తం మచ్చలుమచ్చలుగా వుండి ఎర్రగా మారిపోవడం ఇంకొకటి ; కొన్ని చేపలను కోసి చూస్తే, లోపలి భాగాలు సైతం పుండ్ల మాదిరి వాచి వున్నాయట. మొదట సర్వేపల్లి చెరువులోని చేపలలో ఈ వ్యాధులను గుర్తించారు. ఆ తర్వాత నెల్లూరు చెరువులో సైతం ఇది కన్పడింది. ఇప్పుడు రైతులు పెంచే చెరువులలోనూ వ్యాపిస్తున్నది. ఈ వ్యాధి వ్యాప్తి గురించి తెలిసిన వారు, చేపలు తినడానికే భయపడిపోతున్నారు. ఫలితంగా చెరువుల్లో చేపలు పట్టే మత్స్యకారుల

కొరవ 12 పేజీలో

**SITUATION REQUIRED**

A Ph.D. in FINANCE WITH OVER 10 YEARS EXPERIENCE IN THE FIELDS OF FINANCE, TAXATION, PROJECT FINANCING IS ON A LOOK OUT FOR LIFE LONG SETTLEMENT IN NELLORE. HE IS A PROFESSIONAL HAVING WORKED WITH THE FACULTIES OF ICAI-NEW DELHI AND ICFAI-HYDERABAD.
INTERESTED PROFESSIONALS/FIRMS MAY WRITE

**BOX NO: 440**
**ZAMINRYOT**
NELLORE.

బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు ట్రంక్‌రోడ్ V.R. కాలేజి ఎదరుగా వున్న C.S.C. కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో షుమారు 1200 చదరపు అడుగుల హాలు బాడుగకు యివ్వబడును.
చిన్ని శ్రీనివాసులు శెట్టి జ్యూయలర్స్
ప్రొ. చిన్ని వెంకట సుబ్బారావు
13/98 మండపాల వీధి, నెల్లూరు 524001. Phone No. 23948

మందులు — పొగలతో ఆరోగ్యం చెడుతుందని భయమా ?
దోమల బారి నుండి శాశ్వత నివారణకు
'నెట్‌లాన్' — పాలిమార్ — ఇన్సెక్ట్‌స్క్రీన్స్
5 సంవత్సరాల గ్యారంటీతో అమర్చుకోండి
☞ టౌన్‌లో దోమల బాద పడని వారెవ్వరు ?
☞ రాత్రుళ్ళు నిద్రలేక పనివేళల్లో బద్ధకం ఇక అవసరం లేదు
☞ రసాయనాలు వాడి ఆరోగ్యం చెడగొట్టుకో బళ్ళేదు
☞ ఎలుకలు, బొద్దింకలు, చిమటలు కొట్టవు
☞ శుభ్రం చేసుకోవడం అమిత సులభం
☞ కిటికీలకు, ద్వారాలకు తేలికగా అమర్చవచ్చు
☞ రోజూ పెట్టే ఖర్చుతో పోలిస్తే అతి తక్కువ ఖర్చు
☞ అందమైన 9 రంగులలో లభిస్తాయి
☞ ఇతర వివరాలకు వెంటనే సంప్రదించండి
శ్రీ నీతా ఎంటర్‌ప్రైజస్
నెల్లూరు జిల్లా ఆథరైజ్డ్ డీలర్స్, కార్పొరేషన్ బ్యాంకు ఎదురుగా, 17/125 ట్రంక్‌రోడ్, నెల్లూరు.

# పినాకిని తీరం

## "వేషము మార్చెను. అయినా"

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం మహానాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు మళ్ళీ వేషం మార్చాడు. ఆయన ఇప్పటి వరకు ధరించిన వేషాలన్నిటికంటే ఇది భిన్నంగానే కాదు ; అత్యద్భుతంగా వుంది ; అక్షరాలా అసలు సిసలు తెలుగుదనంగా వుంది ; పదహారణాల (అణాలు బ్రిటిష్ వాళ్ళతోనే పోయాయనుకోండి) ; అయినా మేము ఆ తరం వారం గదా ; ) పెద్దమనిషి తరహాలో వుంది. ఈ తాజా వేషాన్ని కొనసాగిస్తాడో లేదో గాని ప్రస్తుతానికి సహజ రూపంలో వున్న రామరావు గారిని అభినందించవచ్చు.

రామారావు గారిని ఈ వస్త్రధారణలో ఎప్పుడూ చూడలేదు. 1982 లో న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ లాన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ జనన సమావేశంలో రామన్నను జేబీలో పెంగుదోపిన మిల్లు ధోవతి, సిల్కు లాల్చీతో స్వయంగా చూడడం తటస్థించింది. నాటాకు కాషాయ వస్త్రాల్లో కూడా అదే ధారణం కానీ ఇప్పటి వలె అంగ వస్త్రం ఏనాడూ వేసుకున్నట్లులేదు. మారిన ఈ వేషాలు, ధరించిన గుడ్డలు – ముఖ్యంగా అంగవస్త్రాన్ని చూస్తే పొందూరు ఖద్దరు వస్త్రాల అనిపిస్తున్నది. కానీ వెంటనే ఒక సందేహం – ఖద్దరు గుడ్డను ముట్టుకుంటే అపవిత్రుడనైపోతానని, మలిన పడిపోతానని ఆయన మనసులో మెదలలేదా అని ? ఇవి 'ఈనాడు' లో ప్రకటించబడిన రామారావు ఆకర్షణీయంగా వున్న నిండు విగ్రహాన్ని చూచి, వెలిబుస్తున్న అభిప్రాయాలేకాని, ఈ దురుసులో ప్రత్యక్షంగా చూచి మాత్రం కాదు !

స్వాతంత్ర్యానంతరం రాయలసీమ కరువు నిధి సేకరణకు నెల్లూరు వచ్చినప్పుడు, ట్రిమ్‌గా, స్లిమ్‌గా స్మార్ట్‌గా షర్టు ప్యాంటులో టక్ చేసి వచ్చినప్పుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడుగా ప్యాంటు, మోచేతుల వరకు మడిచిన స్లాకుతో ఎలక్షన్ ప్రచారానికి వచ్చినప్పుడు తప్ప రామారావు గారిని నేను మధ్యలో చూడలేదు. సినిమాల్లో దర్శించుకోక పోలేదు. ముఖ్యమంత్రి అయిన తర్వాతనే ఆయన వేషభాష వ్యవహారాల్లో వికారాలన్నీ చోటు చేసుకున్నాయి. ఒక శుభముహూర్తాన హఠాత్తుగా కాషాయాలు, నొసట కాస్త భయంకర రూపాన్నిచ్చే మాంత్రిక బొట్టుతో సాక్షాత్కరించాడు ; ఒక చెవికి లోలక ధరించి బృహన్నలగా భ్రమ కల్గించాడు ; వివేకానందుడిగా వెలిశాడు ; హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో టొప్పు టోపితో రాముడు కాస్త రహీమ్ అయ్యాడు ; గతంలో వలె కాకుండా, ఈసారి ముందుగా ప్రజలకు నోటీసిచ్చి అంగ వస్త్రంతోటి అచ్చం తెలుగు బిడ్డగా అవతారమెత్తాడు. జీవితాంతం ఇంక ఎన్ని అవతారలెత్తబోతాడో, ఎన్ని వేషాలు వెయ్యబోతాడో గాని ! పాత రోజుల పగటి వేషాలు మధ్యలో, నాటక రాయుళ్ళు, నేటి సినిమా వాలాలు ఈ రాజకీయ వేషగాళ్ళకంటే మేలు కాదా ?

''వేషము మార్చెను, భాషను మార్చెను, అయినా మనిషి మార లేదు '' అని సినిమా పాట. రామారావు గారు వేషం మాత్రం మార్చారు. ; మనిషి మారుతాడో లేదో చూడవలసి వుంది. కాని ప్రపంచం మారినా ఆయన మారుతాడనే నమ్మకం లేదు.

## 'స్వామియే శరణం'

### మాదాల

యముడికి శివుడికి వెరవని శ్రీ మాదాల జానకి రాం '' స్వామియే శరణం '' అంటూ అయ్యప్ప స్వామికి దాసోహమై పోయాడంటే ; రాష్ట్రం గాని రాష్ట్రంలో ప్రాంతంగాని ప్రాంతంలో ; అంత దూరాన వున్నా ; ఎంత దూరాన వున్నా కనపడేంత ఎత్తైన కొండ మీద కూడా లేని ఆ స్వామి మీద అంత భక్తి ఏర్పడిందంటే కాలం ఎంత, చిత్రమైనదా అన్పిస్తుంది. అట్లనే రాజకీయంగా పరమశత్రువైన శ్రీ జనార్ధనరెడ్డి మీద మంత్రి జానకిరాంకు ఎక్కడలేని మమకారం, విశ్వాసం ఏర్పడ్డాయంటే కాలం ఎంత విడ్డూరమైనదా అనిపిస్తుంది. మనుషులు నిమిత్త మాత్రులు అంటుంటారే, మనలో వచ్చే అనూహితమైన మార్పులు తలచుకుంటే అది వేదాంతం కాదు, వాస్తవమే అనిపిస్తుంది.

ప్రేమ గ్రుడ్డిది అని సామెత. కానీ భక్తి కూడా అంత కంటే గ్రుడ్డిదే. సిరికాంతులు విరజిమ్మే సింహపురిలో , నల్ల వస్త్ర నియమ బద్ధులైన అయ్యప్ప భక్తుల వుత్సవాలు వూరేగింపులతో పట్టపగలే చిమ్మ చీకట్లు కమ్ముతున్నవా అనిపిస్తున్నదంటే ; మూక రూక బలంగల స్వాములు కొందరు, వూరేగింపులలో ఏనాడూ వీధులలోకి వచ్చి ఎరుగని స్త్రీలు సైతం బారులు తీరి పాల్గొంటున్నారంటే ; రాజు మొదలు పేద వరకు, నగర నాగరికుని నుండి పల్లెటూరి సామాన్యుని వరకు అన్ని వర్గాలు, అన్ని వ్యాపకాలు, అన్ని వ్యసనాలు, అన్ని అవక్ర గుణాలు కలిగిన వారందరూ మాలలు ధరించి కఠోర దీక్షలో తమ నిత్య నైమిత్తిక కార్యక్రమాలలో నిమగ్నులవుతున్నారంటే ; నెల్లూరే ఒక శబరిమలై అయిపోయిందనే భ్రాంతి కలుగుతున్నదంటే – భక్తి ఎంత గ్రుడ్డిదో, మూఢమైనదో విశదమౌతుంది.

భక్తిభావం ఎంత ముదురు పాకాన పడిపోయిందంటే శ్రీ జానకిరాం గారి ఈ పలుకులు చదివితేనే తెలుస్తుంది '' నా నియోజక వర్గంలో మున్నెన్నడూ ఎరుగని రీతిలో పుష్కలంగా వర్షాలు కురిసాయి. దానికి అయ్యప్ప స్వామి కృపే కారణం. రాజకీయంగా నా అభివృద్ధికి కూడా అయ్యప్ప స్వామే కారణం '' అన్నాడట – మంత్రి శ్రీ జానకిరాం 11 తేది తన ! ఈ మాటలు చదివినప్పుడు భక్తి గ్రుడ్డిది కాదు, పుట్టు గ్రుడ్డిది అనిపించింది. లేకుంటే నెల్లూరు జిల్లాలో అయ్యప్ప స్వామి అనే మాట ఎన్నేళ్ళ నుండి వినబడుతున్నది ? ఆ స్వామి మన జిల్లాలో ప్రవేశించి, మన జనాలను ఆవహించి ఎంత కాలమైంది ? ఉదయగిరి తాలూకా పుట్టి, చరిత్రకెక్కి ఎన్ని శతాబ్దాలైంది ? వర్షాలు ఉదయగిరి తాలూకాలో కురవడం ఇప్పుడేనా, మున్నెన్నడూ కురవలేదా ? ఇప్పుడు సరే అయ్యప్ప కృప వల్ల కురిశాయి, ఇంతకు ముందంతా కురవడానికి ఎవరి దయ కారణం ? అయ్యప్ప స్వామి వల్ల వర్షం కురిసిందంటే వరుణ దేవుడు ఆగ్రహించడా ? రాజకీయంగా తన

కొరవ 7 పేజిలో

GREETINGS

*Best compliments to our Friends*

**Mr. K. SURESH REDDY**

**&**

**Capt. A.S. REDDY**

*On the auspicious opening of their*

**SRIDEVI RAW & BOILED RICE MILL**

On 13th Dec '91 at Pottepalem, Nellore

**we Wish the Mill a GRAND SUCCESS**

*— WELL WISHERS —*

N. DOLENDRA PRASAD
N. KOSAL RAM
TIRUPATHI REDDY
JE R&B

P. VASANTHAKUMAR REDDY
T. VANAMALI
C. VENUGOPAL REDDY
JE R&B

## ఒక్క కాంట్రాక్టరు మేలుకోసం పిడబ్ల్యూడి అధికారులు

# సర్వేపల్లి చెరువును సర్వనాశనం చేశారు

జిల్లాలో నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తమై పోయింది. దశాబ్దాల తరబడి పిడబ్ల్యూడి అధికారులు అశ్రద్ధతో, అలక్ష్యంతో, అవినీతితో వ్యవహరించిన తీరు ఫలితంగా నీటిపారుదల అస్తవ్యస్థం కావడమే కాదు — అధ్వాన్నంగా, రైతుల పాలిట శాపంగా తయారైపోయింది. నాలుగువందల ఏళ్ళ నాడు శ్రీ కృష్ణదేవరాయులు ప్రారంభించిన నీటి పారుదల వ్యవస్థ మనది.

## చెరువు తెగుతుందనే భయంతో ఇంజనీర్లే సర్వేపల్లి కాలువకు ఏడుసార్లు గండి కొట్టారట !

వర్షాల ద్వారా వచ్చే నీటిని నిల్వ చేయడానికి రాయల కాలంలో చెరువులు త్రవ్వారు. అవి మూడు వందల సంవత్సరాల పాటు ప్రాణదానం చేశాయి. ఆంధ్ర రైతాంగం పాలిట అపర భగీరథుడైన సర్ ఆర్థర్ కాటన్ నూట ఇరవయ్యేళ్ళ క్రితం రాయల కాలం నాటి సాంప్రదాయ వ్యవస్థను శాస్త్రీయ పరంగా తీర్చి దిద్దాడు.

పెన్న పైన రెండు చోట్ల ఆనకట్టలు కట్టించి, కనిగిరి, నెల్లూరు, సర్వేపల్లి చెరువులు ఆధునీకరించి, వాటికి పెన్న నుంచి కాలువ పారుదల ఏర్పరిచి, ఏ చెరువుకాచెరువుకు య ఎక ట్టు స్థి రీ క రిం( ప్రాంతంలోని ప్రతి అంగుళం పొలానికి చెరువుల నీరు పారేటట్లు పంట కాలువలు త్రవ్వించి పోయాడు కాటన్ మహానుభావుడు.

ఇంజనీరింగ్ కాలేజీలు, కాలుక్యులేటర్లు, కంప్యూటర్లు, ఇంజనీరింగ్ పరికరాలు ఏవీ లేని రోజులలోనే ఆయన అత్యుత్తమైన నీటిపారుదల వ్యవస్థను నెలకొల్పాడు. వరదలు, వర్షపాతం, తుఫాన్లు వంటి అంశాలన్నింటినీ పరిగణంలోకి తీసుకొని, ఎటువంటి విపత్తు ఏర్పడినా, చెరువులకు, కాలువలకు, ప్రమాదం కల్గకుండా చేశాడు. చెరువులకు ఆయన కట్టించిన కాలువలు, డ్రైనేజీ కాలువలు ఈనాటికీ ప్రామాణికమైనవిగా పరిగణింపబడుతున్నాయి. నూరేళ్ళు దాటినా ఆ కాలువలు, తూములు ఇప్పటికీ పక్కాగా పనిచేస్తున్నాయి.

నెల్లూరు జిల్లాలో కాటన్‌కు పెద్ద గుర్తింపు, గౌరవం రాలేదు కాని, గోదావరి జిల్లాలో ఆయన దేవుడితో సమానం. రాజమండ్రిలో ఆయన స్మారక చిహ్నం వుంది. అక్కడి బ్రాహ్మణులు తమ సంధ్యావందన మంత్రాలలో సూర్యుడు, చంద్రుడితో సమానంగా కాటన్‌ను భావించి ''కాటనాయనమః'' అని స్మరిస్తారు. వరదలు, కరువులతో అత్యంత దౌర్భాగ్యంగా వుండిన గోదావరి జిల్లా ప్రజల జీవితాన్ని ఆనకట్టల నిర్మాణం ద్వారా సువర్ణమయం చేసిన పుణ్యాత్ముడు కాటన్.

కాటన్ కట్టిపోయిన ఆనకట్టలను, త్రవ్వించిన చెరువులను, ఏర్పరిచిన కాలువల వ్యవస్థను పిడబ్ల్యుడి అధికారులు

## ఛిన్నాభిన్నమై పోతున్న నీటి పారుదల వ్యవస్థ

తాకకుండా వదిలేసి వుంటే మరొక వందేళ్ళ పాటు అవి రైతాంగానికి ఉపకరించి వుండేవి. కాని ఇంజనీర్లు, తమమిడిమిడి జ్ఞానంతో, శాస్త్రీయ అవగాహన లేకుండా మరమ్మత్తుల పేరిట వాటిని చెడగొట్టి, కాంట్రాక్టర్లకు దొంగ బిల్లులు ఇవ్వడం కోసం లేని రిపేర్లు సృష్టించి మొత్తం వ్యవస్థనే ఛిన్నభిన్నంగా చేశారు. నిరుపయోగ పరచారు ; రైతుల పాలిట వరంగా వుండిన దానిని కాస్త శాపంగా మార్చారు.

పెన్న, కోవూరు డెల్టాల రైతాంగంఅంటే ఒకప్పుడు లక్ష్మీ ప్రియులని పేరు. నెల్లూరు పేరు చెప్తే సంపన్నులనే భావం కల్గడానికి ఈ రెండు డెల్టాలే కారణం. పిడబ్ల్యుడి అధికార్ల పుణ్యమా అని అదే డెల్టా రైతాంగం ఇప్పుడు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఏర్పడింది. పైర్లకు సక్రమంగా నీరందక ఎండిపోయే పరిస్థితి ఒక వైపు, వానలొచ్చినపుడల్లా వరదలు ముంచెత్తి పచ్చటి పైర్లు పాచిపట్టి పోయే దారుణ స్థితి ఇంకొక వైపు రైతాంగాన్ని పట్టి పీడిస్తున్నది. చెరువుల్లో సిల్టు మట్టం ఏటికేడాది పెరిగి పోతున్నది ; కాలువలు పూడిపోతున్నాయి. గుర్రపుడెక్క ఆకు, పాచి పేరుకపోవడం వల్ల కాలువల్లో నీటి ప్రవాహం నిల్చిపోతున్నది. ప్రధాన కాలవులు గండ్లుపడి పోతున్నాయి. చిన్న చిన్న చెరువులు ప్రతి ఏటా తెగుతున్నాయి.

ఆఖరకు పెన్న పొర్లు కట్ట సైతం పాడైపోయింది. పరిస్థితి ఇట్టే కొనసాగితే మరో పదేళ్ళ తర్వాత డెల్టా రైతాంగం వ్యవసాయం మానుకొని, పొలాలు బీడు పెట్టి, వలస పోవలసిన పరిస్థితి ఏర్పడడం ఖాయం.

సర్వేపల్లి రిజర్వాయర్ సంగతే చూడండి ! రాజకీయ వాదులు, పిడబ్ల్యుడి అధికారులు, కాంట్రాక్టర్లు, డెల్టా రైతాంగానికి చేసిన, చేస్తున్న ద్రోహానికి ప్రత్యక్ష

## 12 అడుగుల కెపాసిటీ వున్నా, మట్టం ఆరడుగులకు మించితే చెరువు గతి ఇంతే సంగతులు !


నిదర్శనంగా కన్పిస్తుంది సర్వేపల్లి చెరువు.

6.8 మైళ్ళ విస్తీర్ణంతో జిల్లాలోని అతి పెద్ద చెరువులలో మూడవ స్థానం ఆక్రమిస్తుందిది. 13,500 ఎకరాల రిజిష్టర్డ్ ఆయకట్టు వుంది దీని క్రింద ; అనధికార ఆయకట్టు అంతకంత వుంటుంది. నెల్లూరు, వెంకటాచలం, ముత్తుకూరు మండలాలకు చెందిన దాదాపు 30 గ్రామాలకు ఇదే జీవనాధారం. దీనికి ఎన్ని వందల ఏళ్ళ చరిత్ర వుందో ఈ విలేఖరి త్రవ్వి తీయలేదు కాని, సర్ ఆర్థర్ కాటన్ అమృత హస్తాలతో ప్రాణం పోసుకున్న రిజర్వాయర్లలో ఇది ఒకటి. నెల్లూరు ఆనకట్ట నుంచి సర్వేపల్లి కాలువ ద్వారా దీనికి పెన్న నీళ్ళు చేరుతాయి. చెరువుకు నీళ్ళు తెచ్చే, చెరువు నుంచి నీళ్ళు తీసుకవెళ్ళే కాలువలన్నీ బ్రిటీష్ కాలం నాటివే ! వందేళ్ళ పాటు అవి వాటి రూప కర్తల అంచనాల ప్రకారం నిక్కట్టంగా తమ ధర్మాన్ని నెరవేర్చాయి. గత పదిహేను ఇరవై ఏళ్ళ నుంచి పిడబ్ల్యుడి అధికారులు దీనిని తమ అవినీతి దాహానికి వాడుకోవడంతో

కొరవ 10 పేజీలో



రొయ్యల మరియు చేపల రైతులకు శుభవార్త


ఫీడ్ పెల్లెట్లు

తుషా
రొయ్యల మరియు చేపల ఫీడ్ పెల్లెటైజర్

స్టెయిన్‌లెస్ స్టీలుతో చేయబడిన ఈ యంత్ర సహాయంతో రొయ్యల మరియు చేపల ఫీడ్‌ను పెల్లెట్ల రూపంలో శుచిగా, సులభముగా గంటకు 300 కేజీలు, ఇంకా ఎక్కువ తయారు చేసుకొనవచ్చును. దీనిని సులభంగా ఒక నైపుణ్యతలేని వ్యక్తే నడపవచ్చును. ఒక సంవత్సరంపాటు కంపెనీ వారంటీ యిచ్చిన ఈ యంత్రానికి ఎక్కువ రిపేరులు రావు.

Manufactured & Marketed by
Shalini Enterprises,
Flat No. 7, Dolphin Apartments,
229/B, MIGH, APHB,
S.R. Nagar, Hyderabad - 500 038
Ph.No. 264758



## శుభాకాంక్షలు



యన్.బి.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసి, అందరి మన్ననలు పొందిన

**డాక్టర్. ఐ. గోపాలరెడ్డి గారు**

జె.యన్.టి.యు వైస్ ఛాన్సలర్‌గా నియమింపబడిన శుభసంధర్భంలో

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

N.B.K.R. I.S.T.
Non Teaching Staff Association,
Vidyanagar.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి రేపు (21తేది) ఉదయం జిల్లాకు వస్తున్నారు. ఢిల్లీ నుంచి ఈరోజు (20 తేది) మద్రాసుకు చేరుతారు. రేపు ఉదయాన్నే సూళ్ళూరుపేట. అధికారుల సమావేశం; మధ్యాహ్న భోజనం వాకాడు. అక్కడ కొన్ని చిన్న కార్యక్రమాలు. సాయంత్రం మాల్గాంకాలేజి ప్రారంభోత్సవం. టిటిడి కళ్యాణమండపానికి పునాదిరాయి ప్రతిష్ఠ. రాత్రికి వాకాడు మకాం. 22తేది ఉదయం మేనకూరు ; వెంటనే వెంకటగిరి. మధ్యాహ్నం తిరుపతికి పయనం.

మామూలుగానే ముఖ్యమంత్రి పర్యటనలంటే పోలీసుల హడావిడి జాస్తి ; నక్సలైట్ల హెచ్చరికల వల్ల మరీ కఠినతరంగా వుండేట్లుంది బందోబస్తు.

## మంత్రులు

18 తేది నెల్లూరు రావలసిన రవాణా మంత్రి శ్రీ సాంబశివరాజు, గనుల మంత్రి శ్రీ మాదాల జానకిరాం తమ పర్యటనలు రద్దు చేసుకున్నారు. నక్సలైట్లు ఏ క్షణంలో ఎవర్ని కిడ్నాప్ చేస్తారో తెలియని పరిస్థితి వున్నందువల్ల మంత్రులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని తిరగాలని పోలీసులు హెచ్చరించడంతో ఈ పర్యటనలు రద్దయినాయని అనధికార వార్త.

## సహకార ఎన్నికలు

వినాయకుడి పెళ్ళి వలె వాయిదా పడుతున్న సహకార సంస్థల ఎన్నికలకు మరొకసారి ముహూర్తం నిర్ణయించారు. జిల్లాలోని సొసైటీలకు రెండు విడతలుగా ఎన్నికలు జరుగుతాయి. జనవరి 7,9 తేదులలో నామినేషన్ల స్వీకరణ ; 8,10 తేదులలో పరిశీలన ; 9,11 తేదులు ఉపసంహరణకు గడువు; మొదటిదశకు 21 తేది, రెండవ విడతకు 23తేది పోలింగు జరుగుతుంది. 25, 27 తేదులలో మహిళా సభ్యులను నామినేట్ చేస్తారు. అధ్యక్ష ఎన్నిక 27, 29 తేదులలో జరుగుతుంది.

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, మార్కెటింగ్ సొసైటీలకు ఫిబ్రవరి 12 తేది ఎన్నిక జరుగుతుంది. 9 తేది నామినేషన్లు స్వీకరిస్తారు.

పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలకు జనవరి 17, 19 తేదులలో రెండు విడతలుగా పోలింగు జరుగుతుంది. 3,4 తేదులలో నామినేషన్లు స్వీకరిస్తారు.

సహకార సంఘాల ఎన్నికల పై ప్రభుత్వ చిత్త శుద్ధి పట్ల ఎవరికీ విశ్వాసం లేదు. ఏ సాకుతో ఏదశలో ఎన్నికలు ఆపేస్తారో తెలియదు. మహిళా సభ్యుల నామినేషన్ ద్వారా బలంలేని సొసైటీలలో సైతం అధికార పక్షం నేతలు సొసైటీలను తమ హస్తగతం చేసుకొనే అవకాశం వుండడంతో ఎన్నికల నిర్వహణ ఒక ప్రహసనంగా మిగిలిపోయే ప్రమాదం వుంది. రాజకీయవాదుల ప్రమేయం వున్నంతకాలం ఎన్నికలే కాదు సహకార సంస్థలు బ్రతికి బట్టగట్టడమే అసాధ్యం. రాజకీయవాదులు లేకుంటే సహకార సంస్థలే లేవు. ఈ పిచ్చి కుదరదు; పెళ్ళి జరిగేది కాదు.

## మునిసిపల్ సమ్మె టౌన్ మురికి కూపమే !

11 తేది నుంచి మొదలైన మునిసిపల్ కార్మికులు, సిబ్బంది సమ్మె నిరవధికంగా కొనసాగుతున్నది. తమ జీతాలు మునిసిపల్ నిధుల నుండి కాక, ప్రభుత్వమే నేరుగా చెల్లించాలనేది సమ్మెకు కారణం. వారి కోర్కె సమంజసమైనదే. రాష్ట్రంలోని పెక్కు మునిసిపాలిటీలు ఆర్థికంగా దివాలా తీసి వున్నాయి. శక్తికి మించి పనులు చేపట్టడం, పన్నుల వసూలులో అశ్రద్ధ చూపడం, అవినీతికి పాల్పడడం వల్ల ఏ మునిసిపాలిటీ కూడా ఉద్యోగులకు జీతాలు చెల్లించే స్థితిలో లేదు. కావలి వంటి చిన్న మునిసిపాలిటీలే కాదు — నెల్లూరు వంటి కోట్లాది రూపాయిలు ఆదాయం కల్గిన సంస్థల పరిస్థితీ అంతే. నెల్లూరులో ఈ నెలలో 10 తేది వరకు జీతాలు ఇవ్వలేదు. కమర్షియల్ టాక్సెస్ శాఖను బ్రతిమలాడి కొద్ది మొత్తం తెచ్చుకొని, జీతాలు ఇచ్చారట. కొన్ని చోట్ల నెలల తరబడి జీతాలు ఇవ్వడమే లేదు. జీతాల మీద ఆధారపడి బ్రతికే వారి గతి ఏమి కావాలి ? ప్రభుత్వంలోని ఇతర ఉద్యోగుల మాదిరే తమకూ నెలనెలా జీతాలు సక్రమంగా చెల్లించే ఏర్పాటు చేయాలన్నది వీరి కోర్కె. ప్రభుత్వం మాత్రం మొండి పట్టు పట్టివుంది. పన్నులు వసూలు చేసి జీతాలు తీసుకోవలసిన పరిస్థితులలోనే సిబ్బంది పనిచేయడం లేదు — ఇక జీతాలతో లింకు తీసివేస్తే మునిసిపాలిటీలు చతికిలబడి పోతాయన్నది ప్రభుత్వ వాదన. అదీ నిజమే !

సమ్మె ఫలితంగా టౌన్‌లు మురికికూపాలైపోతున్నా పదిరోజుల నుంచి చెత్తఎత్తేవారు లేరు. ఏ వీధిలో చూసినా చెత్త కుళ్ళపోయి దుర్గంధం వెదజల్లుతుంది. ఈగలు, దోమలు, పెరిగిపోతున్నాయి. సైడు కాలువలు, డ్రైనేజి మాన్‌హోళ్ళు పొంగి పొర్లుతున్నాయి. మరొకవారం సమ్మె కొనసాగితే టౌన్‌లు ఖాళీ చేసి పోవలసి వస్తుంది. రేపటి నుంచి (21తేది) నీటి సరఫరా, లైటింగు సిబ్బంది సైతం సమ్మె చేస్తారట. ఆ పరిస్థితి తలుచుకుంటేనే భయమేస్తుంది. త్రాగను కూడా నీళ్ళు పుట్టవు. రాత్రుళ్ళు

కొరవ 12 పేజిలో



చీరాల డాక్టర్ల టోర్నమెంట్‌లో విజేతలుగా గెల్చిబహుమతి స్వీకరిస్తున్న డాక్టర్ పి. శ్రీధర్, డాక్టర్ ఎం. శ్రీధరరావు


## ఉత్తరక్రియలు



మా అమ్మమ్మ

శ్రీ మతి కనుమూరు రుక్మిణమ్మ

14–12–91 తేది శనివారం

స్వర్గ స్థురాలైనది. ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తర క్రియలు

24–12–91 మంగళవారం – బుధవారం

నిలుపు

25–12–91 – పెద్దకర్మ

పోట్లపూడి గ్రామంలో మా స్వగృహమున జరుగును బంధు మిత్రులు తెలియ గోరుతున్నాము

పెనుమల్లి దయాకరరెడ్డి



**MEENAKSHI SUNDARAM MICA MINES (PVT) LTD.,**

REGD.OFFICE: 61, SPUR TANK ROAD, CHETPET, MADRAS – 31.

## PUBLIC NOTICE

To:

## SHARE HOLDERS

It is noticed that a notice purported to have been signed by the order of the Board by one Mr. P. Seetharam Reddy claiming himself to be the Chairman of the Company has appeared in an issue dated 13.12.1991 in Telugu Weekly, the "Zamin Ryot".

It is hereby brought to the notice of the Shareholders that the meeting called by the Company is the Annual General Meeting pursuant to the notice dated 25.11.1991 issued by the undersigned Mr. P. Sanath Kumar Reddy who is the Managing Director of the Comapany and is the valid notice and the meeting of the Company is scheduled to take place pursuant to the said notice and issued pursuant to the resolution of the Board of Directorson 14.11.1991.

The Shareholders are hereby informed that Mr. P. Seetharam Reddy is not the Chairman of the Company and the Board has not authorised him to publish any notice in the Telugu Weekly "Zamin Ryot", dated 13.12.1991 or in any other manner.

The Shareholders are hereby also informed that the said Public Notice contains falsehood and misrepresentation and if the Shareholders choose not to attend the Annual General Meeting on 23.12.1991 based on the misleading advertisement claimed to have been issued on behalf of the Company, they shall be doing so at their own risk.

for MEENAKSHI SUNDRAM MICA MINES PVT LTD.,

dated : 19.12.1991

(sd.) P. SANATH KUMAR REDDY
MANAGING DIRECTOR

సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా

# హైదరాబాద్ తరలి రావడం హుళక్కేనా ?

ప్రభుత్వం ఎన్ని సబ్సిడీలు, రాయితీలు ఇచ్చినా తెలుగు చిత్ర నిర్మాతలు హైదరాబాద్‌కు మొక్కుపు చూపుగానే వస్తున్నారని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెమాల సుందరరామిరెడ్డి ఇటీవల నిరుత్సాహంతో చెప్పడంలో చాలా వరకు నిజం లేకపోలేదు. కథల చర్చ, సంగీతం కూర్పు, ధ్వనిముద్రణ, రీరికార్డింగ్ అంతా కూడా మద్రాసులో జరగవలసి వస్తోంది. హైదరాబాద్‌లో పాటల రికార్డింగ్, రీరికార్డింగ్‌కు అనువైన రికార్డింగ్ థియేటర్లు లేవు. ఈ సదుపాయాలు నెలకొల్పేందుకు ప్రభుత్వం విముఖత చూపడానికి కారణం ప్రభుత్వ రంగ సంస్థలు నష్టంతో నడుస్తుండడమే. అందుకే ప్రతి నిర్మాత ఇప్పుడు మన రాష్ట్రంలో సినిమాలు నిర్మిస్తున్నట్టు చెప్తూ ! సబ్సిడీలు, రాయితీలు అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితిలో

తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడం ఇప్పట్లో దుస్సాధ్యం అని ఎం.ఎస్.రెడ్డి చెప్పడంతో పొరబాటేమి లేదు.

## ''భలే ఖైదీలు''

లోగడ అశోక్ కుమార్, ప్రాణ్‌లతో ''విక్టోరియా 203'' అనే హిందీ చిత్రం తయారైంది. దాని ఆధారంగా ఎస్.వి. రంగారావు, నాగభూషణాలతో తెలుగు చిత్రం తయారైంది. దీని స్ఫూర్తితో ఇప్పుడు నిర్మితమవుతున్న ''భలే ఖైదీలు'' చిత్రంలో సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, రాంకీ,

బ్రహ్మానందం, బాబూ మోహన్, జీవా, వినోద్, నిరోషా, శ్రీలక్ష్మి, స్రవంతి, వై. విజయ నటిస్తున్నారు. మాటలు: జంధ్యాల, నిర్మాణ నిర్వహణ: జ్యోతి ప్రసాద్, నిర్మాత: జి. భారతి, దర్శకత్వం: వి.బి.ఎల్. వి. ప్రసాద్.

## ఉషాకిరణ్ మూవీస్ కొత్త చిత్రాలు

''తేజా'' లో మాస్టర్ తరుణ్ కథానాయకుడు. సురేష్ హీరోగా నటిస్తున్న 6 చిత్రం నిర్మాణంలో ఉంది. జనవరికి మొదలయ్యే ''వసుంధర'' చిత్రంలో సితార, శరత్‌బాబు, నూతన్ ప్రసాద్, రాళ్ళపల్లి, నిర్మల ప్రధాన నటువర్గం. దర్శకత్వం: సురేష్ కృష్ణ.

ఇది కథ కాదు'' ఏప్రిల్ నుంచి'' పాప్ సింగర్ 'గా తెరకెక్కుతుంది.



ప్రాణదాతలో ధార్మికి, హరీష్, నాగేశ్వరరావు

# అక్కినేనిని చూసైనా నేర్చుకుంటారా హీరోలు ?

''మాధవయ్యగారి మనుమడు'' చిత్రం ప్రెస్ మీట్‌లో ''నా చిత్రాల గురించి – నా పాత్రల గురించి విశ్లేషించడం నాకెప్పుడూ అలవాటు లేదు'' అని అక్కినేని నాగేశ్వరరావు అనడం గమనార్హం. ముఖ్యంగా యువతరం హీరోలు ఈ విషయాన్ని గుర్తించి. ఒకటి రెండు చిత్రాలలో నటించినంత మాత్రానే ''ఇది నాకు విభిన్నమైన పాత్ర. ఛాలెంజింగ్‌గా తీసుకుని నటిస్తున్నాను. ఈ పాత్ర నా మార్కెట్ విలువను పెంచుతుంది. ఈ చిత్రం సూపర్ హిట్ అయితీరుతుంది'' అని కొందరు హీరోలు పలకడం అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులా అనడంలో అర్థం లేదు. హీరోలు ఇలా ప్రగల్భాలు పలకడం చాలా మంది సినిమా అభిమానులకు ఎబ్బెట్టుగానే ఉంటుంది. అంచేత 'ప్రెస్‌మీట్'లలో నేటి హీరోలు అక్కినేనిని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. చిత్త శుద్ధితో కృషి చేయడమే తారల వంతు. ఆ తర్వాత విజయం ప్రేక్షకుల ఆధీనం అన్న విషయాన్ని ఎన్నడూ మరువరాదు.

# పన్నెండేళ్ళ సంగీత దర్శకురాలు : శ్రీలేఖ

'డిసెంబర్ 7 న ఎ.వి.యం., ఆర్.ఆర్. రికార్డింగ్ థియేటర్ వద్ద చాలా మంది గుమికూడి వున్నారు. 12 ఏళ్ళ బేబీ శ్రీలేఖ సంగీత దర్శకత్వంలో పాటలు రికార్డు అవుతాయని తెలిసి కుతూహలం కొద్దీ కొందరు చిత్ర నిర్మాతలు కూడా వచ్చారు. శ్రీ లేఖ సంగీత దర్శకత్వంలో చిత్ర పాడిన పాటకు అందరూ ముగ్ధులై, ఆ చిన్నారిని అభినందించారు. ''ఈ పాప

కొరవ 11 పేజీలో

# తెరవెనుక మేకప్ పై తారల సంవాదం

డాన్స్ డైరెక్టర్‌గా అవతారమెత్తిన నర్తకి అనూరాధ షూటింగ్ స్పాట్‌కి ఫుల్ మేకప్ తో వస్తోంది. '' నువ్వు ఇప్పుడు తెరవెనుక ఉండేదానివి కదా ? నీకు మేకప్ ఎందుకు ? '' అని ఖుష్బు అడిగేసింది. '' మీరు మొన్న గుడికి వచ్చింది దేవుడ్ని మొక్కడానికి కదా ! అప్పుడు మీరెందుకు మేకప్‌లో ఉన్నారు ? '' అని అనురాధ ఠపీమని అడిగేసింది. ఎవరికి ఎవరూ తీసి పోరు ! .

## సినిమా అనుకరణకు చావుదెబ్బలు

ఒక తమిళ సినిమాలో కథానాయకుడు, వీరుడిలా బాలికల పాఠశాలలోని ఒక తరగతికి వెళ్ళి, తాను ప్రేమించిన యువతి మెడలో అమాంతంగా మూడుముళ్ళూ వేసేస్తాడు. ఈ సన్నివేశానికి ప్రభావితుడైన తంజావూరులోని మది అళగన్ అనే పట్టభద్రుడు తాను ప్రేమించిన శాంత అనే పదవ తరగతి యువతిని పెళ్ళాడదలచాడు. కాని, ఆమె నిరాకరించింది. దానికో ఆగ్రహించిన ఆ యువకుడు సినిమాలోలాగే తరగతి గదిలోకి వెళ్ళి ఆమె మెడలో పసుపుతాడు కట్టబోయాడు. నిర్ఘాంతపోయిన ఆ గదిలోని ఇతర విద్యార్థినులు ఆ యువకుడ్ని వారించి, అతని మీద చెప్పుల వర్షం కురిపించి, అతడ్ని ఆ తరగతి బయటే ఒక స్తంభానికి

కొరవ 11 పేజీలో

# కొబ్బరిలౌజులాగుంది 'కొబ్బరిబొండాం'

కాస్త బొద్దుగా వుండే వ్యక్తిని బొండాంలా వున్నాడ్రా అని అంటారు ఎగతాళిగా. బొండాం అంటే కొబ్బరి బొండాం అని వారి వుద్దేశం. అంటే పెద్దదిగా వుండి నీళ్ళు నిండుగా వుంటె టెంకాయ అన్నమాట. కోనసీమ ప్రాంతం కొబ్బరిబొండాంలకు ప్రసిద్ధి. ఈ పేరు పెట్టి యస్. వి. కృష్ణారెడ్డి, కె. అచ్చిరెడ్డి ఒక సినిమా తీశారు. ఈ చిత్రంలో కొబ్బరిబొండాంగా రాజేంద్రప్రసాద్ నటించాడు. కాలేజీ స్టూడెంట్ రాజా పాత్రలో

ఈ రాజా వీధిబడిలో చదివే రోజులనుంచి ''కొబ్బరి బొండాం''అనే హాస్యపేరుకు అర్హుడైపోయాడు. ఇక ఈ అమాయకుడు కాలేజీలో చేరిన తొలిరోజుల్లో కాలేజీ అబ్బాయిలు, అమ్మాయిలూ రాజాను కొబ్బరిబొండాంగానే వర్ణిస్తూ అల్లరిచేస్తారు.

అలా చేసిన వారిలో నిరోషా అనే అమ్మాయి ప్రముఖురాలు. నిరోషా ఒక ప్రత్యేక తరహా అమ్మాయి. పాట పల్లవిలో ఒక వాక్యం తాను చెప్పి ఆ తర్వాత వాక్యం చెప్పమని రాజాను అడుగుతుంది. చిలిపిగా ఏడిపించుక తింటుంది. ఇలా అల్లరి చిల్లరిగా తనను హేళన పట్టించే ఆ పిల్లను రాజా ప్రేమిస్తాడు. మొదట ఆ పిల్ల అంగీకరించదు. అయినా అతను

**చిత్రసమీక్ష**
***
గిద్దలూరు గోపాలరావు

పట్టువదలకుండా తన చేతనైన ట్రిక్‌లు, చమక్కులు ప్రయోగించి ఆ అమ్మాయిని లోబరచుకుంటాడు. కాని ఆ అమ్మాయి అన్న ( మల్లికార్జునరావు) అమ్మాయిని పెళ్ళి చేసుకునేందుకు రెండు నిబంధనలు విధిస్తాడు. అందులో ఒకటి రాజా వెంటనే ఉద్యోగం సంపాదించాలి. ఐదు లక్షలు సంపాదించియివ్వాలి. రాజా ఉద్యోగం సంపాదిస్తాడు. కాని డబ్బు సంపాదించటంలో కొన్ని యిబ్బందులకు గురవుతాడు. కష్టపడి లంకెబిందెలు సాధిస్తే అందులో అస్థికలు చిక్కుతాయి. చివరన ఒక బాక్సింగ్ పోటీలో పాల్గొని డబ్బు సంపాదిస్తాడు. నిరోషాను తన స్వంతం చేసుకుంటాడు.

ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన యస్. వి. కృష్ణారెడ్డి కథ, స్క్రీన్‌ప్లే వ్రాయటమే గాక సంగీతంగూడా సమకూర్చాడు. ఈ కుర్రవాడు అన్ని శాఖల్లో సత్తావున్నవాడుగానే కనిపిస్తున్నాడు.

కథా విషయానికొస్తే ఇది ఒక పెద్ద కథేమీ కాదు. కాని ఇందులో చాలా హాస్యసన్నివేశాలున్నాయి. హాస్యపాత్రలున్నాయి. వీటిని సక్రమంగా ఉపయోగించుకొని ఈ చిత్రాన్ని హాస్యరసజల్లుగాను శృంగార హరివిల్లుగాను

కొరవ 11 పేజీలో

సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా సినిమాసినిమా

